***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం: | విజయవాడ,
తేది : 20 నవంబరు, 2017.

## అక్రమ అరెస్టుకు ఖండన.

ప్రత్యేకహోదా సాధన కమిటీ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు చేపట్టిన ఛలో అమరావతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అరెస్టులతో అడ్డుకోవడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలనుండి వస్తున్న వారిని ఆదివారం రాత్రి నుండే అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లలో ఉంచడం దుర్మార్గం. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులను, కార్యకర్తలను సోమవారం ఉదయాన్నే అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లలో నిర్బంధించి అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయం. విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్ష, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు వందల మందిని అరెస్టు చేసి విజయవాడ చుట్టుప్రక్కలున్న పోలీస్‌స్టేషన్‌లలో నిర్బంధించారు.

అధికారంలోకి రావడానికి ముందు రాష్ట్రానికి ఐదు సంవత్సరాలు కాదు. పది సంవత్సరాలు ప్రత్యేకహోదా కావాలని మాట్లాడిన బిజెపి, టిడిపి నాయకులు ఇప్పుడు ఆ ఊసే ఎత్తకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయి. ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటామని వాగ్దానం చేసి, ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం మూడేళ్ళు అయినా ప్రత్యేకహోదా, విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం దాని మోసకారితనానికి నిదర్శనం. ప్రత్యేకహోదా కోసం ప్రజలు ఆందోళన చేస్తుంటే సిఎం చంద్రబాబు 'అది ముగిసిన అధ్యాయం' అని ప్రకటించడం రాజకీయ అవకాశవాదం.

ప్రత్యేకహోదా సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాస్, శివాజీలతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.వి.కృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ (యం.యల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు కె.రామారావు, సిపిఐ కార్యదర్శివర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఓబులేశు, నగర కార్యదర్శి దోనేపూడి శంకర్, వైసిపికి చెందిన పలువురు నాయకులను అరెస్టు చేశారు. వీరితోపాటు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.రమేష్, రాము, డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు,ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ, రామ్మోహన్, ట్రేడ్‌యూనియన్ నాయకులు కె.స్వరూపరాణి మహిళా సమాఖ్య అధ్యక్షులు జయలక్ష్మిలతోపాటు వందలాది మందిని అరెస్టు చేశారు. వీరందరినీ తక్షణమే విడుదల చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేసిన వివిధ పార్టీలు, సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

**(వై.వెంకటేశ్వరరావు)**
సిపిఐ(యం)

**(జల్లి విల్సన్)**
సిపిఐ

**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమొక్రసీ

**(గుర్రం విజయకుమార్)**
సిపిఐ(యంఎల్)

**(యం.వెంకటరెడ్డి)**
యంసిపిఐ(యు)

**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్)లిబరేషన్

**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమొక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ